


మల్లన్న జాతర ఏర్పాట్లపై కదలికలేవి..?


# జర్నలిస్ట్ వార్త

RNI NO:Title-Code:-TELTEL02102

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలోలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 301 గురువారం 28 నవంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts


## గౌతమ్ అదానీపై లోక్‌సభలో విపక్షాల గందరగోళం



2లో.





2లో.

## పిల్లలు చనిపోతే తప్ప స్పందించరా?

మాగనూరు ఘటనపై తెలంగాణ హైకోర్టు సీరియస్..

- మాగనూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఫుడ్ పాయిజన్
- స్కూల్‌లో ఫుడ్ పాయిజన్ తీవ్రమైన అంశమన్న హైకోర్టు
- అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపాటు
- వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామన్న ప్రభుత్వ న్యాయవాదిపైనా ఆగ్రహం

## రిజర్వేషన్ కోసం హిందువంటే అనుమతించం

- మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే
- రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి
- మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి
- మత మార్పిళ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించం
- మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- రిజర్వేషన్ కోసం హిందువంటే అనుమతించం

న్యూఢిల్లీ,హైదరాబాద్ నవంబర్27(జర్నలిస్ట్ వార్త):
మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్? పేర్కొంది. మిగతాది 2లో...



## నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు బీఆర్ఎస్ 'గురుకుల బాట'



గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, కాలేజీలను పరిశీలించనున్న బీఆర్ఎస్

గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని విమర్శ

సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా

ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నట్లు వెల్లడి

2లో.

## బిఆర్ఎస్ భూబాగోతాన్ని వెలికితీస్తాం

ధరణిని అడ్డంపెట్టుకొని వేలాది ఎకరాలు కబ్జా చేసిన గులాబీ నేతలు కాంగ్రెస్ పంచిన 26లక్షల ఎకరాల అసైన్డ్ భూముల లెక్కలు తీస్తున్నాం

ఎన్‌డిఎ కౌంట్‌డౌన్ ఆరంభమైంది

మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



2లో.

## బఫర్ జోన్‌లను నిర్ధారించే వరకు హైదరాబాద్ చెరువుల పరిరక్షణ మాదే

: హైకోర్టు కీలక వ్యాఖ్యలు

ఇప్పటి వరకు పలు చెరువులకు నోటిఫికేషన్లు జారీ చేశామన్న హెచ్ఎండీఏ

తదుపరి విచారణ డిసెంబర్ 30కి వాయిదా వేసిన హైకోర్టు



హైదరాబాద్ నవంబర్27(జర్నలిస్ట్ వార్త):
హెచ్ఎండీఏ పరిధిలోని చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను నిర్ధారించే వరకు హైదరాబాద్‌లోని చెరువుల పర్యవేక్షణ బాధ్యత తమదేనని తెలంగాణ హైకోర్టు స్పషం చేసింది. నగరంలోని అన్ని చెరువుల పర్యవేక్షణ తమదేనని తెలిపింది. రామమ్మ చెరువు బఫర్ జోన్‌లో నిర్మాణాలు జరగకుండా చూడాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది.
మిగతాది 2లో...

## తవ్వుతున్న మొరం తరలించేది ఎక్కడికి?



- ఎన్ని క్యూబిక్ మీటర్లకు పర్మిషన్ ఇచ్చారు?
- గ్రావెల్ తరలింపుపై స్పష్టత కరువు
- నిభంధనలు విరుద్ధంగా మొరం రవాణా
- అధికారులకు సమాచారమిచ్చినా ఫలితం లేదు

2లో.

## బిజెపి వైపు తెలంగాణ చూపు

ప్రధాని మోదీని కలిసిన తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు

మోదీని కలిసిన వారిలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్

మోదీతో కాసేపు ముచ్చటించిన ప్రజాప్రతినిధులు

రాజాసింగ్ భుజం తట్టిన ప్రధాని మోదీ



హైదరాబాద్ నవంబర్27(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయి భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. ఈ పరిస్థితుల్లో బీజేపీ వైపు ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు. బు ధవారం ఢిల్లీలోని తన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నిర్వహించిన భేటీ అనంతరం ప్రధానమంత్రి తన ఎక్స్ వేదికగా ఫోటోలతో సహా ట్వీట్ చేశారు. గత బిఆర్ఎస్ దుష్టపాలన వల్ల కలిగిన భయాందోళనలో ఇంకా ప్రజలు అలాగే ఉన్నారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరితో విసిగిపోయిన ప్రజలు బిజెపి పాలన కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో బీజేపీ వేగంగా బలపడుతోందన్న మోడీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడాలని బిజెపి నేతలకు దిశానిర్దేశం చేశారు. బీజేపీ స్వరం గట్టిగా వినిపిస్తూనే ఉందని, తమ పార్టీ నేతలు బిజెపి అజెండాను గ ట్టిగా వివరిస్తూనే ఉంటారని ప్రధాని తన ట్వీట్‌లో స్పష్టం చేశారు.

## ఇథనాల్ ఆగింది

పరిశ్రమను నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశం ప్రభుత్వానికి, సిఎంకు నివేదిక ఇచ్చిన కలెక్టర్

గత ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల పునఃసమీక్షకు సర్కార్ నిర్ణయం ఆందోళన విరమించిన గ్రామస్థులు

దిలావర్‌పూర్:నవంబర్27(జర్నలిస్ట్ వార్త):
నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించిం ది. ఇథనాల్ పరిశ్రమ అనుమతులు, షరతులు, స్థానికుల ఆందోళనపై నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రభుత్వానికి, సిఎం రేవంత్‌కు ని వేదిక ఇచ్చారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు గ త ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనుమతులను పునః సమీక్షించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని స్థానికంగా ఇబ్బందులు తలెత్తకుండా అవసరమై న చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అవసరమైతే



పరిశ్రమ అనుమతులను రద్దు చే యాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా సమాచా రం. తాజాగా ప్రభుత్వ సూచనల మేరకు ఇథనా ల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. దిలావర్‌పూర్ మండల కేం ద్రంలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రెండవ రోజు రాస్తారోకో నిర్వహించారు. ఉదయం నుం డి దిలావర్‌పూర్,గుండంపెల్లి గ్రామంలోకి అధిక సంఖ్యలో పోలీసులు చేరుకొని రైతులను, ప్రజలను అరెస్టులు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. దీంతో ఆగ్రహించిన గ్రామ ప్రజలు పోలీసులకు ఎదురు తిరిగి గ్రామం నుండి వెళ్లాలని ఎదురు తిరిగారు. ఈ సందర్భంగా గుర్తు తెలియని ఆకతాయిలు రాళ్లు రవ్వడంతో పోలీసులు అక్కడ నుండి దూరంగా వెళ్లిపోయారు. పలువురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేయడం పట్ల ఆగ్రహించిన రెండు గ్రామాల ప్రజలు దిలావర్‌పూర్ బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.

జర్నలిస్ట్ వార్త





మొరం తవ్వుతున్న దృశ్యం,

- ఎన్ని క్యూబిక్ మీటర్లకు పర్మిషన్ ఇచ్చారు?
- గ్రావెల్ తరలింపుపై స్పష్టత కరువు
- నిభందనలు విరుద్ధంగా మొరం రవాణా
- అధికారులకు సమాచారమిచ్చినా ఫలితం లేదు

# తవ్వుతున్న మొరం తరలించేది ఎక్కడికి?



తవ్వకాల కారణంగా గండి పడిన చోటు,



మెయిన్ కెనాల్ కాలువ ధ్వంసమైన చోటు

**వరంగల్/ నవంబర్ 27,(జర్నలిస్ట్ వార్త):**

సంగెం మండలం షాపూర్ గ్రామ శివారులో తవ్వుతున్న మొరం రవాణా ఎలాంటి ఆటంకం లేకుండా సాగుతోంది. గత మూడు రోజుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా మొరం రవాణా కొనసాగుతుందని వార్తా కథనాలు ప్రచురితమవుతున్న సంగతి తెలిసిందే. ఇట్టి విషయమై సంబంధిత అధికారులకు వీడియో, ఫోటోలు, స్థానికుల ఆరోపణల మేరకు వార్త కథనాలు ఆధారంగా నిలిచాయి. అయినప్పటికీ తవ్వుతున్న మొరం రవాణా ఎక్కడికి తరలిస్తున్నారన్న విషయమై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేకపోవడం దురదృష్టకరం. ఏదైనా సందర్భంలో ఆరోపణలు వ్యక్తమైతే సంబంధిత అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ కొనసాగిస్తే, చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా అధికారులు పనిచేస్తుంటారు. అలాంటిది షాపూర్ గ్రామ శివారులో నిర్వహిస్తున్న మొరం తవ్వకాల రవాణపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అంతర్గతంగా వారికి సహకరిస్తున్నారనడానికి అతిశయోక్తి లేదు. పగటిపూట మాత్రమే రవాణా కొనసాగించాలి, 1000 క్యూబిక్ మీటర్ల వరకే తవ్వకాలు చేయాలని పర్మిషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇదే అదునుగా తీసుకున్న కాంట్రాక్టర్ తనదైన శైలిలో దాదాపుగా 2500 క్యూబిక్ మీటర్ల మేర తవ్వకాలు నిర్వహించినట్లు ప్రచారం జరుగుతుంది. పగటిపూట మాత్రమే కొనసాగించాల్సిన రవాణా రాత్రి సమయంలో సైతం నిబంధనలతో పని లేకుండా పగలు రాత్రి తేడాలు లేకుండా తవ్వకాల నిర్వహణ కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే వాదన చర్చనీయాంశంగా మారింది. ఇట్టి విషయమై బుధవారం ఇరిగేషన్ శాఖకు సంబంధించిన భాద్యులు ఒకరు సంఘటన స్థలానికి చేరుకున్నట్లు సమాచారం. వారు వెళ్ళిన తర్వాత తవ్వకాల నిర్వహణపై ఆరోపణలు వస్తున్నాయన్న సందర్భంలో ఉన్నతాధికారులు తక్షణమే తవ్వకాల నిర్వహణ నిలిపివేయాలని ఆదేశించినట్లు వారితో చెప్పగా, ఒక్క గంట సమయం మాత్రమే నిలిపివేసి, ఆయన వెళ్లిన తరువాత యదావిధిగా తవ్వకాల నిర్వహణ కొనసాగిస్తూ, అధికారుల ఆదేశాలను సైతం గాలికి వదిలేశారు. వారిని అడ్డుకోవడం అటు స్థానికులకు, ఇటు సంబంధిత అధికారులకు సాధ్యమయ్యే పని కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. నిబంధనలకు నీరోదిలిపెట్టి, తనదైన శైలిలో వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకునే ప్రసక్తి కనిపించడం లేదన్న వాదన చర్చగా మారింది.

## అభివృద్ధి పేరుతో దారి మళ్ళిస్తున్న కాంట్రాక్టర్..

టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధి పనులకు తరలిస్తున్నారని అందరినీ దారిమల్లించి, తవ్వుతున్న మొరం ఇతరులకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని, కాంట్రాక్టర్ పై వచ్చిన ఆరోపణలు తెలిసిందే. ఒక్కసారి ఎంతో కొంత పర్మిషన్ తీసుకుంటే చాలు, ఇష్టానికి ఎంతైనా తవ్వుకోవచ్చు, అందుకు అధికారులే సహకరిస్తారన్న దోరణిలో కాంట్రాక్టర్ వ్యవహారం కనిపిస్తుందనడానికి ఆశ్చర్య లేకపోతుంది. మూడు రోజులుగా వస్తున్న ఆరోపణలపై చర్యలు తీసుకోకపోవడం నిదర్శనంగా నిలుస్తోంది.

## ఇప్పటికే మెయిన్ కెనాల్ కాలువ గండి పడింది..

గతంలో ఎవరి ఇష్టానికి వారు తవ్వకాల నిర్వహణ కొనసాగించి కెనాల్ మెయిన్ కాలువ గండిపడి ధ్వంసం అయ్యే పరిస్థితికి తీసుకువచ్చారు. గండి పడిన చోట ఇప్పటివరకు మరమ్మత్తు పనులు మొదలే పెట్టలేదు. ఇది ఇలా ఉండగా ఇరిగేషన్ అధికారులు పర్మిషన్ ఇచ్చారు. టెక్స్ టైల్ పార్కు అభివృద్ధి పనులకు తవ్వకాలు చేస్తున్నామని మరోపక్క ఇష్టానికి అధిక మొత్తంలో తవ్వకాలు చేస్తూ మొరం తరలిస్తున్నారు. గతంలో జరిగిన ఘోరమైన పరిస్థితి చాలదంటూ ఇంకా తవ్వకాలని నిర్వహణకు తెరలేపడం ఎవరి ప్రయోజనాల కోసమని అటు స్థానికులు ఇటు రైతన్నలు అభ్యంతర పడుతున్నారు. ఇప్పటికైనా మెయిన్ కెనాల్ కాలువ ధ్వంసమైన చోట వారి దగ్గర మరమ్మత్తు పనులు చేపట్టి, ఇచ్చిన పర్మిషన్ రద్దు చేస్తూ, వచ్చిన ఆరోపణల మేరకు కాంట్రాక్టర్ పై విచారణ చేపట్టి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

---

# పిల్లలు చనిపోతే తప్ప స్పందించరా?

## మాగనూరు ఘటనపై తెలంగాణ హైకోర్టు సీరియస్..

హైదరాబాద్ నవంబర్27(జర్నలిస్ట్ వార్త):

నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కలుషిత ఆహారం కారణంగా విద్యార్థులు ఆసుపత్రి పాలైన ఘటనపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తీవ్రమైన అంశమని పేర్కొన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. అధికారులు నిద్రపోతున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంలో మూడుసార్లు భోజనం కలుషితమైతే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పిల్లలు చనిపోతే తప్ప స్పందించరా? అని నిలదీశారు. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమన్న న్యాయస్థానం.. ప్రభుత్వం ఈ ఘటనలను సీరియస్‌గా తీసుకోవడం లేదని మండిపడింది. హైకోర్టు ప్రశ్నలపై స్పందించిన ప్రభుత్వ న్యాయవాది వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామని చెప్పారు. ఆయన స్పందనపైనా న్యాయస్థానం మండిపడింది. వివరాల సేకరణకు వారం రోజులు ఎందుకని ప్రశ్నించింది. ఆదేశాలు ఇస్తే కానీ పనిచేయరా? అని ఆగ్రహం వ్యక్తం చేసింది.

# రిజర్వేషన్ కోసం హిందువంటే అనుమతించం

(మొదటి పేజి తరువాయి)

ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీనపరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది. హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని అప్పర్? డివిజన్ కర్క్ పోస్ట్?కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్?సీ సర్టిఫికెట్? ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తున్నానని, అందుకే ఎస్?సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్? క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్?గా మతం మార్పినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషన్?రకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్? ప్రయోజనాల కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది. అందుకే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతించమని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.

# బఫర్ జోన్‌లను నిర్ధారించే వరకు హైదరాబాద్ చెరువుల పరిరక్షణ మాదే

(మొదటి పేజీ తరువాయి)

మరోవైపు, హెచ్ఎండీఏ పరిధిలో 3,532 చెరువులు ఉన్నాయని గత జులైలో విచారణ సందర్భంగా ప్రభుత్వం తెలిపింది. వాటికి బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించాలని హైకోర్టు ఆదేశించింది. ఈరోజు రామమ్మ చెరువు బఫర్ జోన్‌పై విచారణ సందర్భంగా హెచ్ఎండీఏ కమిషనర్ విచారణకు హాజరయ్యారు. ఇప్పటి వరకు 2,793 చెరువులకు ప్రాథమిక నోటిఫికేషన్లు జారీ చేశామని, 530 చెరువులకు తుది నోటిఫికేషన్లు జారీ అయ్యాయని తెలిపారు. తదుపరి విచారణను డిసెంబర్ 30కి వాయిదా వేసింది. ఆ లోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

# బిఆర్ఎస్ భూబాగోతాన్ని వెలికితీస్తాం

హైదరాబాద్ నవంబర్27(జర్నలిస్ట్ వార్త):

: కాంగ్రెస్ హయాంలో పంచిన 26 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల వివరా లు సేకరిస్తున్నామని, ధరణి వచ్చిన తర్వాత గత ప్ర భుత్వంలో వేల ఎకరాల అసెన్డ్ భూములు అన్యాక్రాం తం అయ్యాయని వాటి గురించి ప్రస్తుతం ఆరాతీస్తున్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. వాటిని తిరిగి అర్హులైన పేదలకు పంచుతామని ఆయ న పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష పాత్ర నిర్మాణాత్మకంగా ఉండాలని ఆయన సూ చించారు. ప్రభుత్వంతో పాటు ప్రతిపక్షం కూడా ఉం డాలన్నదే తమ ప్రభుత్వం అభిమతమని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోందని, బిజెపి డౌన్ ట్రెండ్ స్టార్ట్ అయ్యిందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తాము బిఆర్ఎస్ ఎ మ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి రావాలని ప్రోత్సహించడం లేదని, వారు అక్కడ ఇమడలేక గ్రూపులుగా మారి ఆ పార్టీని వీడుతున్నారని, కొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారని ఆయన తెలిపారు. హైదరాబా ద్ అభివృద్ధికి పదివేల కోట్లు కేటాయించామని త్వరలోనే పెద్ద ఎత్తున ప్రారంభోత్సవాలు ఉంటాయని ఆ యన పేర్కొన్నారు.బుధవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా పలు విషయాలను వెల్లడించారు. కేరళలో, జార?ండ్‌లలో మం చి మెజారిటీతో గెలిచామని మహారాష్ట్రలో కూడా పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ గెలిచిందన్నారు. కేరళ వయనాడ్లో అత్యధిక మెజారిటీతో ప్రియాంక గాంధీ గెలిచారని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూ డాలని అనుకుంటున్నామని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని త్వరలో దీనికి సంబంధించి సిఎం రేవంత్, పిసిసి అధ్యక్షుడు భేటీ అవుతారని ఆయన చెప్పారు. ప్రతినెల ఆర్టీసికి రూ.400 కోట్లను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గ్యాస్ రూ.500లకే ఇస్తున్నామని ఆయన తెలిపారు. రైతు భరోసాపై కసరత్తు జరుగుతోందని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా త్వరలో విధి, విధానాలు ప్రిపేర్ అవుతున్నాయన్నారు.

# నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు బీఆర్ఎస్ 'గురుకుల బాట'

హైదరాబాద్ నవంబర్27(జర్నలిస్ట్ వార్త):

నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు.గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేదన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు.విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు

# గౌతమ్ అదానీపై లోక్‌సభలో విపక్షాల గందరగోళం

న్యూఢిల్లీ,నవంబర్27(జర్నలిస్ట్ వార్త): అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు.అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదిస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెత్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు.రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు.

## రైతు లకు రూ. 500 బోనస్ ఇవ్వడం సంతోషకరం

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మలకు ప్రత్యేక ధన్యవాదాలు...**

**-వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి..**



తల్లాడ/నవంబర్ 27(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ ప్రభుత్వం రైతులకు వరికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇవ్వడం సంతోషకరమని వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి అన్నారు. బుధవారం తల్లాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సహకార సంఘంలో సన్నరకం ధాన్యాన్ని అమ్ముకున్న ప్రతి రైతుకు ప్రభుత్వం క్వింటాకు 500 బోనస్ రైతుల అకౌంట్లలో వేస్తుందని వెల్లడించారు. అమ్మిన మూడో రోజే బోనస్ వేస్తుందని సూచించారు. అర్హులైన ప్రతి రైతుకు బోనస్ అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ రాయపురం సాంబయ్య



హన్మకొండ బ్యూరో /నవంబర్ 27(జర్నలిస్ట్ వార్త):
హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి తల్లి పింగిలి సౌదామిని పరమపదించినందున బుధవారం టీపీసీసీ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ రాయపురం సాంబయ్య వారి స్వగ్రానికి వెళ్లి పరమార్శించారు. ఈ సందర్భంగా వారి వెంట ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మట మహేష్ గౌడ్ కాజీపేట మండల పార్టీ అధ్యక్షులు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు కాంటెస్ట్ జెడ్పిటిసి పోలేపల్లి బుచ్చిరెడ్డి రైతు సంఘం అధ్యక్షులు గ్యాదర భాస్కర్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు నకిరేకంటి మోహన్ గౌడ్ మాజీఎస్ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి కలకోట నాగభూషణం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జట్టబోయిన రాజు బండి మహేందర్ చిర్ర శ్రీనివాస్ గౌడ్ సమ్మెట రాజు తదితరులు ఉన్నారు.ఽ

## రాయపూడి జైకర్ పార్థివ దేహాన్ని కి నివాళులు

**అర్పించిన తెలుగుదేశం నాయకులు అభిమానూలు**



ఖమ్మం జిల్లా బ్యూరో /నవంబర్ 27(జర్నలిస్ట్ వార్త ):
జిల్లానాయకులు ఖమ్మం నగర మాజీ ప్రధాన కార్యదర్శి , మాజీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఖమ్మం నగరంలో పలుదేవాలయాలకి చైర్మన్ గా పనిచేసిన రాయపూడి జైకర్ మరణించటం భాదాకరమని తెలుగు దేశం పార్టీ జిల్లా నాయకులు విచారం వ్యక్తం చేసారు. బుధవారం వారి పార్థివ దేహాన్ని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ , మాజీ తెలుగురైతు అధ్యక్షులు మందడపు సుధాకర్ , రాష్ట్ర మహిళా నాయకురాలు చుండూరు రాజరాజేశ్వరి , జిల్లా నాయకులు నాగార్జున శ్రీనివాస్ , పాలడుగు క్రిష్ణప్రసాద్ , మందావెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి



ఖమ్మం జిల్లా బ్యూరో /నవంబర్ 27(జర్నలిస్ట్ వార్త):
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నేతృత్వంలో చేపట్టిన పాదయాత్రలలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ నుండి వేములవాడ వరకు మొదలైన పాదయాత్రల ప్రారంభోత్సవంలో పాల్గొని నడిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు . ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో పొందుపరిచిన హామీలైన ప్రతి ఉద్యమకారుడు కి 250 చ.గ. ల ఇంటి స్థలం తో పాటు గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు, 25 వేల రూపాయల పెన్షన్ మంజూరు చెయ్యాలన్నారు. ఉద్యమ కారుల డిమాండ్ ల అమలుకై ఈ మహాపాదయా త్ర ను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు . ఈ పాదయాత్ర గురువారం వేములవాడ చేరుకుని అక్కడ ముగిస్తుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసారయ్య , తెలంగాణ ఉద్యమకారులు రవీంద్ర చౌహన్ , శ్రీనివాస్ నాయక్ , మోదుగు ఆశీర్వాదం , బచ్చు రమణ , రెడ్డెబోయిన వర లక్ష్మి ఉమ్మడి ఖమ్మం డిస్ట్రిక్ట్ ఉమెన్ చైర్మన్ , గాలి రాము గౌడ్ , ఎల్లన్న గౌడ్ , ఎస్.కె యాకోబు , సుందర్రావు , చక్రధర్రావు , కామని అనంత లక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , పద్మ , మరీ , యక లక్ష్మి , షేక్ యాకుబ్ , గాలి రాము , అంకాలు చక్రధర్ రావు , చాగంటి ప్రసాద్ , ఇనుప సుంధారావు , నారపొంగు వెంకటి , నారాపొగు సైధులు , లంజాపల్లి బాబు , కోప్పుల ముని , రచమళ్ళ ఉమాయాదవ్ , ఆకారపు కృష్ణ వేణి , గద్దె వెంకటరమయ్య , అమీన్ తదితరులు పాల్గొన్నారు .

# సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం

**-సోనాల మండల చిరకాల కలను నెరవేరింది**

**-ఇది సోనాల మండల ప్రజల విజయం**

**-టీపీసీసీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్**







బోథ్ / 27నవంబర్ (జర్నలిస్ట్ వార్త): సోనాల మండల కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి అదిలాబాద్ ఇన్చార్జి మినిస్టర్ సీతక్కకి బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ కి ఏఎంసి చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సోనాల మండల కాంగ్రెస్ కమిటీ పాలాభిషేకం చేసి మీటయిలు పంపిని చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్ మాట్లాడుతు నాడు సోనాల మండలం కోసం 80 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రతి ఒక్కరు కొట్లాడి సోనాల మండల గెజిట్ ను సాధించారని సోనాల మండల ప్రజల కోరిక మేరకు కార్యాలయాలు ఏర్పాటుకై కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి సీతక్క ఆడే గజేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇది ఏ ఒక్కరి విజయం కాదని సోనాల మండల ప్రజల విజయమని మన్నారు .ఈ కార్యక్రమంలో సోనాల పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్ , బీసీ సెల్ అసెంబ్లీ అధ్యక్షులు భోజన్న,నల్ల విజయ భాస్కర్ రెడ్డి గాజుల పోతన్న , కసిరే పోతన్న,పోశెట్టి హరీసింగ్ గంగారెడ్డి,పవన్, బలిరాం , అంకుష్ , ముండే శ్రీధర్ , రాజేష్, శ్రీనివాస్,సుదర్శన్,అమృత రావు ,ప్రకాష్, తులసి రామ్ , మహిళా నాయకురాల్లు అనిత, రాధా, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చకుంటే

# హస్తం పార్టీని అంతం చేసేలా ఉద్యమిస్తాం

**-వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు గిద్దె రాజేష్**





వర్ధన్నపేట /నవంబర్ 28(జర్నలిస్ట్ వార్త):
అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చకుంటే వరంగల్ జిల్లా వర్ధన్నపేట నుంచే హస్తం పార్టీని అంతం చేసేలా ఉద్యమిస్తామని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు గిద్దె రాజేష్అన్నారు. బుధవారం వర్ధన్నపేట మండలం ఇల్లందలో నిర్వహించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర సదస్సులో రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూ డిసెంబర్ 3న ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ కేంద్రం నుంచి తమ పోరాటాన్ని ప్రారంభిస్తామని,అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చకుంటే వరంగల్ జిల్లా వర్ధన్నపేట నుంచే హస్తం పార్టీని అంతం చేసేలా ఉద్యమిస్తామన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన తన తల్లి గిద్దె భాగ్యమ్మ చిత్రపటానికి సంఘం నేతలతో కలిసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000 పెంచుతామని ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఆర్టీసీ బస్సులో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను గుర్తించి వాటిని భర్తీ చేస్తామని, తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖ కొనసాగిస్తామనీ, అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన నాటి హస్తం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నేటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా వికలాంగుల సమాజం పట్ల పక్షపాతం ప్రదర్శిస్తున్నారని మండి పడ్డారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పగ్గాలు చేపట్టి వచ్చేనెలతో ఏడాది పాలన పూర్తి చేసుకోవస్తున్న ఏడాది పాలనలో వికలాంగుల సమాజానికి ఆయన ఎలగబెట్టింది ఏమీ లేదని వికలాంగుల సమాజానికి ఇచ్చిన హామీలు హమలుకు శ్రీకారం చుట్టాలని లేకుంటే భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజకీయ సమాధి చేస్తామని హెచ్చరించరించారు. హనుమకొండ రాష్ట్ర సదస్సు వేదిక నుంచే వికలాంగుల సమస్యలు పట్టించుకోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన తీరు నిరసిస్తూ ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ కేంద్రంగానే పెద్ద ఎత్తున వికలాంగుల తిరుగుబాటు యుద్ధాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి సంఘం వర్ధన్నపేట మండల అధ్యక్షులు జెట్ట బోయిన శ్రీనివాస్ రాయపర్తి మండల అధ్యక్షులు ఇస్లావత్ బాలకృష్ణ వెన్నెల సుస్మిత చందూరు మండల అధ్యక్షుడు ఆకారపు వెంకన్న యాదయ్య సైదులు కోదాడ వసంతి హాస్పిటల్ ల్యాబ్ చైర్మన్ సయ్యద్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు

**- ఆకస్మిక తనిఖీ నివేదిక సమర్పించిన అధికారులు**

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**






వరంగల్ బ్యూరో/ నవంబర్ 27,(జర్నలిస్ట్ వార్త): సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంక్షేమ వసతి గృహాలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో భోజనం నాణ్యత, మౌలిక సదుపాయాలు తెలుసుకునేందుకు జిల్లావ్యాప్తంగా నియమించిన 46 మంది జిల్లాస్థాయి అధికారులు తహశీల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో 2 రోజుల పాటు విస్తృతంగా తనిఖీలు చేసి, అక్కడి పరిస్థితులపై అధికారులు నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించిన ప్రకారం తనిఖీ చేసిన అధికారులు నివేదికలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నివేదిక ఆధారంగా సక్రమంగా నిర్వహణ జరగని సంబంధిత సంక్షేమ వసతి గృహం, ప్రభుత్వ విద్యా సంస్థలు, పాఠశాలల బాధ్యులు, అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అధికారులు తరచుగా ఆయా మండలాలలోని వసతి గృహాలకు ప్రభుత్వ విద్యా సంస్థలను ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మౌళిక వసతులు కల్పించేలా చూడాలన్నారు. ఈ సమీక్షలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, తనిఖీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన టి పి సి సి

**ఎస్ టి సెల్ కోఆర్డినేటర్ రాయపురం సాంబయ్య**



ఐనవోలు /నవంబర్ 27(జర్నలిస్ట్ వార్త):మృతుల కుటుంబాలను టి పి సి సి ఎస్ టి సెల్ కోఆర్డినేటర్ రాయపురం సాంబయ్య బుధవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశం మేరకు
ఐనవోలు మండలం లోని పత్తిని గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడతల రాజు తండ్రి కీర్తిశేషులు విడుదల సారయ్య సంవత్సరీకానికి శ్రద్ధాంజలి ఘటించారు. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఉప్పర రమేష్ ప్రమాదని గురి కాగా వారి కుటుంబాని పరామర్శించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్ గౌడు కాంటెస్టెడ్ జెడ్పిటిసి పోలేపల్లి బుచ్చిరెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నగర కంటి మోహన్ గౌడ్ కిసాన్ సెల్ అధ్యక్షులు గ్యాదర భాస్కర్ గ్రామ పార్టీ అధ్యక్షులు మదూరి మల్లేశం సీనియర్ నాయకులు బండి మహేంద్ర గౌడ్ చిర్ర శ్రీనివాస్ గౌడ్ ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ బండి సంపత్ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు సమ్మెట రాజు గౌడ్ బండి రమేష్ గౌడ్ సూరయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ని కలిసిన ఉద్యమకారులు**



**వర్ధన్నపేట/నవంబర్27(జర్నలిస్ట్ వార్త ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన ఉద్యమకారుల సంకల్ప మహా పాదయాత్రలో వర్ధన్నపేట ఉద్యమకారులు పాల్గొన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం నుండి వేములవాడ వరకు సంకల్ప మహా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ తో కలిసి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి అనంతరం పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా అనేక పోరాటాలు చేసిన ఉద్యమకారులను గత ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. జార?ండ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన విధంగా ప్రతి ఉద్యమకారుడికి 25 వేల పెన్షన్, 250గజాల నివాస స్థలం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,ఉచిత ట్రైన్ పాస్, బస్ పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కన్నం కుమారస్వామి, తుమ్మల రవిందర్,ఆరెల్లి నాగార్జున, విలాసారపు వెంకట్, షబ్బీర్, రమేష్, గోధుమల విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణతోనే దళితులకు సమన్యాయం

**-మండల ప్రెసిడెంట్ కొండమడుగు గణేష్ మహారాజ్**

బోథ్ / నవంబర్ 27(జర్నలిస్ట్ వార్త): ఎస్సీ వర్గీకరణ తోని దళితులకు సమన్యాయం జరుగుతుందని ధర్మ సమాజ్ పార్టీ బోత్ మండల ప్రెసిడెంట్ కొండమడుగు గణేష్ మహారాజ్ స్పష్టం చేశారు.బుధవారం మండల కేద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు ఏకపక్షంగా కొన్ని కులాలు చేజెక్కించుకుంటున్నారు. జనాభా దామష ప్రకారం ఎవరి వాటా వారికి వచ్చే విధంగా ఎస్సీ వర్గీకరణ జరగాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తానని ప్రకటించి ఇప్పటికే ఇచ్చిన టువంటి నోటిఫికేషన్ లకు ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయారని తెలిపారు. ప్రభుత్వం నడిపే శక్తి లేకపోతే గద్దె దిగిపోవాలని విమర్శించారు. డిఎస్సి నియామకాల్లో గ్రూపు వన్ నోటిఫికేషన్లలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని, వర్గీకరణ చట్టం చేసేంతవరకు కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత కులాల మధ్య అసమానతలు తొలగిపోవాలంటే ఎస్సీ వర్గీకరణ పక్కాగా అమలు జరగాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన కమిషన్లు అన్ని వర్గీకరణకు అనుకూలంగా నివేదికలు ఇచ్చాయని ఇప్పటికి యూనివర్సిటీ మెట్లు ఎక్కని ప్రభుత్వ ఉద్యోగం అంటే తెలియని దళిత ఎస్సీ కులాలు దాదాపు 45 కు పైగా ఉన్నాయని, వర్గీకరణ ద్వారానే దళితులందరికీ సమన్యాయం జరుగుతుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేసి దళితులందరికీ సమాన అవకాశాలు అందేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు వెంకటేష్ మహారాజ్ ఉపాధ్యక్షులు కుందూరు సుధాకర్ మహారాజ్ ప్రధాన కార్యదర్శి బిక్క రమేష్ రాథోడ్ నరేందర్ కృష్ణ పెళ్లి స్వామి తదితరులు వున్నారు.

# మాలల సింహగర్జన మహాసభ విజయవంతం చెయ్యాలి

**-సోనాలలో మాలల సింహ గర్జన పోస్టర్ల విడుదల**

**-మాలల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలక రాజు, జిల్లా కమిటీ బొబ్బిలి సుధాకర్**





బోథ్/ నవంబర్ 27(జర్నలిస్ట్ వార్త): డిసెంబరు1నాడు హైదరాబాద్ లో జరగబోయే మాలల సింహగర్జన మహాసభ కార్యక్రమానికి మాలలు మాలలో ఉపకులాలు అందరూ ఏకమై సభను సభకు హాజరై విజయవంతం చేయాలని మాలల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలక రాజు, జిల్లా కమిటీ బొబ్బిలి సుధాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రం లో మాలల సింహగర్జన పోస్టర్లు విడుదలచేసి అనంతరం వారు మాట్లాడుతూ మాలకులస్తులు ప్రతి గ్రామంలో తిరుగుతూ మాల,మహార్ లను చైతన్యం చేస్తూ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టకుండా చూసేందుకు మాలలు చేస్తున్న ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బోథ్ మండల మాలల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలక రాజు, జిల్లా కమిటీ బొబ్బిలి సుధాకర్ ఉపాధ్యక్షులు బూర్గుల సందీప్ ప్రధాన కార్యదర్శి మొరుగు ప్రభాకర్ కోశాధికారి బోడ లక్ష్మణ్ జాయింట్ సెక్రటరీ మునేశ్వర్ సోమన్న సురేందర్ ఊశన్న అధ్యక్షులు బూర్తులస్వామి ఉపాధ్యక్షులు సర్పెసంతోష్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బత్తుల ప్రవీణ్ మహార్ సంక్షేమ సంఘం అధ్యక్షులు భీమ్రావు పాటిల్ బొంగరాల మల్లయ్య మాజీ అధ్యక్షులు బత్తుల రమేష్ మల్లేష్ మహేశ్వర్ మొరుగు మహేష్ మునేశ్వర్ దేవి దాస్ బత్తుల పెద్ద రాము పాటీల్ పెద్ద లక్ష్మణ్, ప్రవీణ్ భూషణ్ తోపాటు పొచ్చేర, కౌట మాల కమిటీలు వున్నారు.

# హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం

**- జయప్రదం చేయ్యాలని పిలుపు నిచ్చిన మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్**



వర్ధన్నపేట/నవంబర్ 27(జర్నలిస్ట్ వార్త): పార్టీలకు సంఘాలకు అతీతంగా మాదిగ జాతిని ఒకే వేదిక మీదకు తీసుకురావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ డిసెంబర్ రెండో తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సంఘం ఏర్పడిన అనతి కాలంలోనే రాష్ట్రంలో తన ఉనికిని చాటుకుంది రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి కృషి చేసింది కీలకమైన అంశాల మీద వివిధ రంగాల్లో పనిచేస్తున్న మన మాదిగ జాతి బిడ్డలను కదిలించింది ఒక తాటి నిధికి తెచ్చే ప్రయత్నం చేస్తున్నది అయితే జాతి ఐక్యత మరింత బలోపేతం కావడానికి మాస్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మనం వేసిన అడుగు మొదటిదే మనం నడవాల్సిన దూరం ఎంతో ఉందన్నారు కాబట్టి మాదిగ జాతి ఐక్యతను మరింత పెంచుకోవడానికి బలమైన శక్తిగా రూపాంతరం చెందడానికి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి డిసెంబర్ 2న రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు నిర్వహించి సమావేశ చేయాలని భావించామన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ సంఘం నిర్మాణం రాష్ట్ర కమిటీలు జిల్లా కమిటీలు మండల గ్రామ కమిటీల ఏర్పాటు అనేక అంశాలపై చర్చించి ప్రజాక్షేత్రంలో సమస్యల మీద పోరాడటం జాతిని ఐక్యను చేయటం ప్రధాన ఎజెండాగా తీసుకొని భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేయన్నామని ఆయన అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐ ఆర్ టి ఎస్ అధికారి అప్పికట్ల భరత్ భూషణ్ , రిటైర్డ్ ప్రొఫెసర్ పోలె పొంగు ముత్తయ్య, బంద్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామి, హైకోర్టు ఎక్స్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముత్యాలమురళీధర్, ఓఎన్జిసి రిటైర్డ్ జి జి ఎం ఇమ్మడి విజయ్ పాల్ తదితరులు హాజరవుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కావున రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి జాతి ఐక్యం కోరుకునే ప్రతి ఒక్కరూ హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాస్ రాష్ట్ర నాయకులు జన్ను రాములు, మారపల్లి ఎల్లయ్య, మరిపట్ల మస్తాన్, మరిపట్ల భాస్కర్, చిదురాల శ్యామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ అడిషనల్ సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్

**- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు**

**- ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు - కార్యనిర్వాహణ అధికారి కె. శేషభారతి**





వరంగల్ బ్యూరో/ నవంబర్ 27,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళీ దేవస్థానాన్ని బుధవారం తెలంగాణ అడిషనల్ సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ ఎం.ఎస్.కె.వి.వి సత్యనారాయణ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన అడిషనల్ సెంట్రల్ పి.ఎఫ్ కమీషనర్ కు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి, దేవాలయ స్థలపురాణం వివరించి, అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి, తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ పి.ఎఫ్ కమీషనర్ బిందు భూషణ్, తానయ్య, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సూర్యప్రకాష్, రవికుమార్ తదితర అధికారులు పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వాహణ అధికారి కె. శేషభారతి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# మృతురాలి కుటుంబాని పరామర్శించిన

**బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.**





వర్ధన్నపేట/నవంబర్ 27(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట నియోజకవర్గం, కుమ్మరిగూడెంగ్రామ ని కి చెందిన నాంపెల్లి శేఖర్ తల్లి నాంపెల్లి యాదమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.బుధవారం వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి జడ సతీష్ , మహమ్మద్ రఫీబూత్ అధ్యక్షులు చిర్ర రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు పోటీ పరీక్షల్లో రాయాలి...

**వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులు...**

**మండల విద్యాశాఖ అధికారి బైరి సరళ...**



**చెన్నారావుపేట**
**నవంబర్ 27 (జర్నలిస్ట్ వార్త)...**

చెన్నారావుపేట మండలం లోని ఎం.ఆర్.సి.కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా పునరుత్పాదక శక్తి వనరులు అంశంపై బుధవారం మండల స్థాయిలో వ్యాసరచన పోటీలను మండలవిద్యాశాఖాధికారి బైరి సరళ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ. మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షల్లో పాల్గొనాలని తెలిపారు. జరిగిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి కె.జి.బి.వి పాఠశాల నుండి డి.స్వాతి,ద్వితీయ బహుమతి ఉప్పరపెల్లి హైస్కూల్ నుండి ఏ.సాత్విక మరియు తృతీయ బహుమతి కె.జి.బి.వి.పాఠశాల నుండి బి.స్రవంతి గెలుపొందారు. ఇట్టి విద్యార్థులు 29 నవంబర్ రోజున శంభునిపేట హైస్కూల్ లో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాలని ఎం.ఈ. ఓ . తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు పోలేపల్లి రవి, వెంకటేశ్వర రావు,రామకృష్ణ, యశోద మరియు ఎం.ఆర్.సి.సిబ్బంది స్వప్న ,సీఆర్పీ లు సంపత్,స్వామి మరియు బాలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి కృషి చేయాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్ బ్యూరో, నవంబర్ 27,( జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి సమష్టిగా కృషి చేసి, యువత, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు యువత బానిస కాకుండా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా కళాశాలలు, పాఠశాల విద్యార్థి దశ నుంచి యువత మత్తుకు బానిసగా మారుతునందున మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో బాధ్యతగా పని చేయాలన్నారు. వాటిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. ఏర్పాటు చేసిన 240 ప్రహరీ క్లబ్ ల ద్వారా విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డిసిపి రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధానికి పోలీస్‌శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని అన్నారు. గంజాయి సాగు, వినియోగం, రవాణాకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి, ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని వ్యవసాయ, అటవీ తదితర శాఖల అధికారులను కోరారు. గంజాయి సాగు చేయొద్దని ఏఈవోలతో రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. సాగుచేసే వారిపై కేసులు నమోదు చేసి వారి ఆస్తులు జప్తు చేస్తామని, హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ఎక్సైజ్ తదితర శాఖలకు పోలీసుశాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, డీఎస్పీ సైదులు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అరవింద్ కుమార్, జిల్లా వైద్యా ఆరోగ్యాధికారి సాంబశివరావు, ఎఫ్ ఆర్ ఓ సందీప్, జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్, అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి మురళీధరన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు మారలే

## _మిల్లర్లు సివిల్ సప్లై అక్రమాలు అరికట్టాలి -అఖిలభారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి

ఐనవోలు/నవంబర్ 27(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ మారిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు మారలే దని,మిల్లర్లు సివిల్ సప్లై అక్రమాలు అరికట్టాల్సిన సమయం వచ్చిందని -అఖిలభారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. బుధవారం ఐనవోలు మండలం కొండపర్తి గ్రామంలో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు మార్కెట్ లో జరుగుతున్నావు కదా ఒకలపై రైతులు వారికి వివరించారు.ఐకిపి సెంటర్లో ధాన్యం తెచ్చి 15 రోజులు అవుతున్న కొనుగోలు చేయడం లేదని. తేమశాతం ప్రభుత్వం నిర్ణయించిన దానికి లోపు ఉన్న కాంటాలు పెడతలేరని. కింటాకు 5 కిలో లు కొత పెడుతున్నారని. సరైన టైంలో గన్ని బ్యాగులు ఇవ్వడం లేదని. కాంటాలు అయిన తరువాత బిల్లులు ఇవ్వడం లేదని. ఐకిపే వారు వేసిన కాంటాలను బదులు మళ్లీ మిల్లర్లు కోతలు పెడుతు డబ్బులు తగ్గిస్తున్నారని టారి ఫ్ బిల్ ఇవ్వలేదని వీటితోపాటు అనేక విషయాలు దృష్టికి తెచ్చారు. అనంతరం రైతులతో మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో తీసుకువస్తే అక్కడ సిమెంటు గద్దెలు లేకుండా ధాన్యాన్ని నేలపై పోయడం వల్ల ధాన్యం మటీ లో కలుస్తున్నారు.కొనుగోలు కేంద్రాలలో షెడ్లు లేకపోవడంతో అకాల వర్షాలు వస్తే దాన్యం పనికిరాకుండా రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని అన్నారు. మార్కెట్ కు రావడానికి టోకెన్ ఇచ్చి నప్పటికీ అందుకు కావలసిన గన్ని బ్యాగులు సరఫరా చేయడం లేదన్నారు.ఈ ప్రభుత్వం వ్యవహరిస్తునాన్న తీరు పై ఆవేదన వ్యక్తం చేశారు.ఐకెపి సెంటర్ వారు కాంటాలు పెట్టిన తర్వాత కూడా మిల్లర్లు తూకంలో కోత పెడుతూ డబ్బులు తగ్గిస్తున్నారని అన్నారు. గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ రైతుల ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి ప్రభుత్వ ప్రైవేటు గోదాములు లేకపోవడం వల్ల అకాల వర్షాలు వస్తే



పంట తడిచి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని కొనుగోలు కేద్రాలకు తీసుకువస్తే కొనుగోలు కేంద్రంలో క్వింటాకు 5కేజీలు తరుగు పేరా తీస్తున్నారాని తెలిపారు. ఇప్పటి వరకు 5 కింటాల ధాన్యం కొనుగోలు చేశారు. కింటాకు ఐదు కిలోల చొప్పున తీయడం వల్ల250 క్వింటాలు 250%ళ%2350. 590500 అదనంగా రైతుల నుండి దోపిడీ చేశారని వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం శాస్త్రీయంగా నాణ్యత ప్రమాణాలు చూడాలి సివిల్ సప్లై మిల్లర్ల మోసాలు అరికట్టాలి గన్ని బ్యాగులు సౌకర్యం రైతులకుందే విధంగా చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యా%శీ% అకాల వర్షాలు కురిసి తడిస్తే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి లింగయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గుండెకారి మహేందర్ మండల అధ్యక్షులు మడిగే నాగరాజు. మండల ఉపాధ్యక్షులు కుంకాల నారాయణరెడ్డి. మండల నాయకులు గుండెకారి బాబురావు దీకొండ ఉప్పలయ్య,వరికల గోపాల్ రావు గోపాల్. ధర్మారావు సమ్మారావ్ రామారావు మహేందర్రెడ్డి రవీందర్రావు కుమారస్వామి లక్ష్మీనారాయణ లక్ష్మి. జక్కుజ వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న జాతర ఏర్పాట్లపై కదలికలేవి..?

- కళ్యాణ మహెూత్సవ వేడుకలకు సమయం కావొస్తుంది
- ముందస్తు ప్రణాళిక కోసం సమావేశమెప్పుడు?
- ఇప్పటి వరకూ ప్రారంభం కానీ జాతర పనులు
- ఈ జాతరకు ఉత్సవ కమిటీ నిర్వాహనేనా?
- ఆలయ కమిటీనీ ఎన్నుకునే అవకాశం ఉంటుందా?
- తక్కువ సమయంలో పనులు ఏ విధంగా చేయనున్నారు?
- రాష్ట్రంలోని నలుమూలల భక్తులు హాజరుకానున్నారు
- యధావిధిగా భక్తులకు మళ్లీ నిరాశే ఎదురవనుందా?



**ఐనవోలు / నవంబర్ 27,(జర్నలిస్ట్ వార్త):** ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒకటైన పేరుగాంచిన ఐనవోలు మల్లికార్జున స్వామి దేవాలయ జాతర ఏర్పాట్లపై ఇప్పటివరకు కదలికలు కనిపించడం లేదు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతరత్రా రాష్ట్రాల నుంచి ప్రతి సంవత్సరం భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతూనే వస్తుంది. లక్షల్లో హాజరవుతున్న భక్తులకు మాత్రం ప్రతి సంవత్సరం మౌలిక వసతులే కల్పనలో నిరాశ ఎదురవుతుంది.

ప్రతిసారి ఈసారైనా జాతర ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగిస్తారన్న నమ్మకాన్ని భక్తులు కోల్పోతున్నారు. అందుకు నిదర్శనంగా ఇప్పటివరకు ఎలాంటి ప్రణాళికలు రూపొందించకపోవడంతో ఇలాంటి అనుమానాలకు తావిస్తోంది. జనవరి మాసంలో నిర్వహించే మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవ వేడుకలకు చూస్తుండగానే సమయం దగ్గర పడుతుంది.

ఇప్పటివరకు ఆలయ పరిసరాల్లో ఇంకా జాతర పనులు ప్రారంభం కాకపోవడంతో ఆలయ ప్రాంగణంలోని భక్తులంతా రకరకాల ప్రస్తావన కొనసాగిస్తున్నారు. జాతర ఏర్పాట్లపై ఇప్పటివరకు సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అరుదైన మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవ వేడుకలకు ఇంకా పనులు ఎప్పుడు మొదలెడుతారు? ఎప్పటి వరకు పూర్తి చేస్తారన్న విషయమై ఆలయ సమీపంలోని భక్తులు ముచ్చటిస్తున్నారు. లక్షల్లో హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఏర్పాట్లు చేయనున్నారో తెలియాల్సి ఉంది. ప్రతి సంవత్సరం సంక్రాంతి మొదలుకొని ఉగాది వరకు కొనసాగించే జాతర మహెూత్సవ వేడుకలకు ఇతర ఇతర రాష్ట్రాల నుంచి భక్తుల సంఖ్య అధికమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు జాతర ఏర్పాట్లలో నిర్వాహకుల కదలిక కనిపించకపోవడంతో ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల విమర్శలకు తావిస్తోంది.

### ఆలయ కమిటీని ఎన్నుకునే ప్రస్తావన ఉందా?

పోయిన సంవత్సరం జాతర సమయంలో మాత్రమే ఉత్సవ కమిటీని తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నారు. జాతర సమయం పూర్తయిన తర్వాత యధావిధిగా అధికారుల నిర్వహణలోని ఆలయ కార్య నిర్వహణ కొనసాగించడం జరిగింది. ఈసారి ఉత్సవ కమిటీ కాకుండా, ఆలయ కమిటీని ఎన్నుకుంటున్నారని ఆశతో ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. వర్ధన్నపేట మండలానికి చెందిన వారిని ఎన్నుకునే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది. ఇదే తరుణంలో ఐనవోలు మండలానికి చెందిన వారికే అవకాశాన్ని కల్పించాలంటూ మరోవైపు ఆశావాహులు మెండుగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆలయ కమిటీ ఎన్నికకు సమయం పడుతుందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వీలైనంత త్వరగా దేవాలయ కమిటీని ఎన్నుకున్నట్లయితే తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ఆశవాహులు ఆశపడుతూ ఉండగానే మరో ప్రస్తావన చర్చనీయాంశంగా మారింది. జాతరకు సమయం దగ్గర పడుతున్న కొద్ది కాలయాపన చేస్తూ, తిరిగి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసి జాతరను దాటు వేసే ధోరణి కనిపిస్తుందన్న ఆరోపణ మండల కేంద్రంలో చర్చగా మారింది.



మల్లన్న దేవాలయ కార్యనిర్వాహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు

జాతర మహెూత్సవ వేడుకలలో భాగంగా దేవాలయ కార్య నిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావుని వివరణ కోరగా వారు తెలిపిన వివరాల ప్రకారం జాతర సంబంధిత ప్రణాళిక సమావేశం నిర్వహించిన తర్వాతే అన్ని శాఖల వారికి బాధ్యతలను అప్పగించడం జరుగుతుందన్నారు. ఈ జాతర వేడుకల్లో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. ఆలయ ప్రాంగణంలోని టెండర్లు పూర్తి దాదాపుగా పూర్తికావచ్చాయన్నారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా జాతర కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నామని తాము తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి/నవంబర్ 27 (జర్నలిస్ట్ వార్త): మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు,రాయపర్తి ప్యాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్ర రెడ్డి సతీమణి వెంకటలక్ష్మి,కొండాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎద్దు నారాయణ బుధవారం అనారోగ్యంతో మరణించగా వారి అంతిమ యాత్రలో మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మృతుల కుటుంబాలకు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టెస్కాబ్ చైర్మన్ మార్నేని జన్మదిన వేడుకలు

**-శుభాకాంక్షలు తెలిపిన ఉద్యమకారులు,కాంగ్రెస్ నాయకులు**



వర్దన్నపేట/నవంబర్27(జర్నలిస్ట్ వార్త ): తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవిందర్ రావు జన్మదిన వేడుకలు బుధవారం ఐనవోలు మండలంలోని తమ సొంత గృహంలో ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా భారీగా కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి ఈ వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వర్దన్నపేట తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తుమ్మల రవిందర్,కాంగ్రెస్ నాయకులు పులి శ్రీనివాస్, ఉద్యమ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు విలాసారపు వెంకట్,షబ్బీర్,గోధుమల విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

# మార్నేని దంపతులకు హనుమాన్ రాతి విగ్రహం బహుకరించిన భాను ప్రసాద్

**- జన్మదిన వేడుకల్లో యువజన కాంగ్రెస్ నాయకులు**



వర్దన్నపేట/నవంబర్27(జర్నలిస్ట్ వార్త): టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావును వర్దన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు పత్రి భాను ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ బుదవారం కలిశారు. టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు జన్మదినం సందర్భంగా ఐనవోలు మండల కేంద్రంలోని మార్నేని స్వగృహంలో వర్దన్నపేట యువజన కాంగ్రెస్ నాయకులు పత్రి భాను ప్రసాద్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్నేని రవిందర్ రావు మధుమతి దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి హనుమాన్ రాతి విగ్రహాన్ని బహుకరించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోజిరెడ్డి, దాడి యాదగిరి,శ్రీపాద సతీష్,హరీష్ రెడ్డి,రాకేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో వికలాంగులకు రూ.6వేల పెన్షన్

హైదరాబాద్ నవంబర్27(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో వికలాంగులకు ప్రకటించిన రూ.6 వేల పింఛన్‌ను వీలైనంత త్వరగా అందిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి అనసూయ సీ తక్క అన్నారు. అలాగే త్వరలోనే వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను సైతం భర్తీ చేస్తామని ప్రకటించారు. వికలాంగుల సమస్య లు పరిష్కరించాడినికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. గచ్చిబౌలి స్టేడియంలో వికలాంగుల క్రీడోత్సావాలను మంత్రి సీతక్క చేతుల మీదుగా బుధవారం ఘనంగా ప్రారంభించా రు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎంఎల్సీ పట్నం మ హేందర్ రెడ్డి, సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డీ,



వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య ముత్తినేని, ఉమెన్‌కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి, కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శైలజ పాల్గొన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని వికలాంగులకు పండుగ రోజు మాదిరిగా ఘనంగా జరుపుకుందామని అన్నారు. ఏదో ఒక రకమైన వైకల్యం ఉన్నప్పటికీ ఆత్మ స్థైర్యంతో, బలమైన సంకల్పంతో వికలాంగుల క్రీడల్లో ప్రపంచ స్థాయిలో పథకాలు సాధించడం నిజంగా చారిత్రిక అంశమని కొనియాడారు. వరంగల్ బిడ్డ జీవన్ జీ దీప్తి పారా ఒలింపిక్ క్రీడలలో కాంస్య పథకం సాధించి దేశం గర్వించేలా చేసిందని మంత్రి అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఆమెకు కోటి రూపాయలు నగదు, 500 గజాల స్థలం ఇచ్చామని, గ్రూపు 2 ఉద్యోగం కూడా త్వరలోనే ఇస్తామని మంత్రి సీతక్క చెప్పారు.

# నేటి నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్/ నవంబర్ 27,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాలు నేటి నుంచి డిసెంబర్ 2 తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ నగరంలోని కాకతీయ మెడికల్ కళాశాల (కెఎంసి) లోని ఎన్ ఆర్ ఐ మిలినియం హాల్లో ఈరోజు మధ్యాహ్నం 3 గంటల సమయానికి అంతడుపుల నాగరాజు బృందం కళాకారులచే ప్రజా ప్రభుత్వం పిలిచింది సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 2వ, తేదీనజయ జయహే ప్రజాపాలన పేరుతో అలేఖ్య కళాబృందాలచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు, సాధించిన విజయా లను వివిధ కళారూపాల్లో ప్రదర్శిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో నగరప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కలెక్టర్ కోరారు.

# కాబోయే భర్తను పరిచయం చేసిన కీర్తి సురేష్



దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరైన కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. తన చిరకాల మిత్రుడు ఆంటోనీ తట్టిల్‌తో ఏడడుగులు వేయబోతున్నారంటూ తమిళ మీడియాతో పాటు ఇటు తెలుగులో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో కీర్తి తాజాగా కీలక ప్రకటన చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నిజం చేస్తూ.. తన బాయ్‌ఫ్రెండ్‌ను కీర్తి సురేశ్ తాజాగా పరిచయం చేశారు. ఆంటోని తట్టిల్‌తో 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ఇద్దరూ సూర్యుడివైపు చూస్తున్న ఓ అందమైన ఫొటోను పంచుకున్నారు. ట్వీట్‌కు లవ్ సింబల్‌తో అని క్యాప్షన్ పెట్టారు. ఈ ట్వీట్ చూసిన అభిమానులు, నెటిజన్లు కీర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఆంటోనీ దుబాయ్‌కి చెందిన వ్యాపారవేత్త అని తెలిసింది. వీరిద్దరూ కలిసి ఒకే పాఠశాలలనే చదివినట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ హైస్కూల్ ప్రేమికులు ఇప్పుడు వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారు. కాగా, డిసెంబర్ రెండో వారంలో డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుందని సమాచారం. డిసెంబర్ 11, 12 తేదీల్లో గోవాలో గ్రాండ్ వెడ్డింగ్ జరగబోతోందంట. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు తెలిసింది. అయితే, తమ మధ్య ఉన్న రిలేషన్ షిప్ గురించి ఓపెన్ అయిన కీర్తి సురేశ్.. పెళ్లి గురించి మాత్రం ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు.

# నా కెరీర్‌లో ఎక్కువ కష్టపడింది వర్షం సినిమాకే : త్రిష



తమిళ బ్యూటీ త్రిష కృష్ణన్ వర్షం సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రభాస్ కథానాయకుడిగా వచ్చిన ఈ చిత్రం 2004లో వచ్చి మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా త్రిషకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డు తెచ్చిపెట్టింది. అయితే తన కెరీర్‌లో ఇప్పటివరకు అత్యంత కష్టపడిన సినిమా అంటే వర్షం సినిమానే అని చెప్పుకోచ్చింది ఈ భామ. రీసెంట్‌గా ఒక తమిళ అవార్డుల వేడుకలో పాల్గోన్న త్రిష కృష్ణన్ తన అమ్మ ఉమ కృష్ణన్‌తో హాజరైంది. అయితే అవార్డు తీసుకోవడానికి వేదికపైకి త్రిష వెళ్లగా.. యాంకర్ త్రిష అమ్మను అడుగుతూ.. త్రిష కృష్ణన్ తన కెరీర్‌లో ఏ సినిమాకు అత్యంత కష్టపడిందని అడుగుతుంది. దీనికి ఉమ కృష్ణన్ మాట్లాడుతూ.. త్రిష కెరీర్‌లో చాలా కష్టపడిన చిత్రం వర్షం. ఈ సినిమా కోసం 45 రోజులు వర్షంలోనే గడిపాం. ఇదంత చూసి ఈ సినిమా మానేసి చెన్నైకి వెళదాం అనుకున్నాం. కానీ ధైర్యంతో ముందుకు నడిచాం. ఈ సినిమా విడుదలయ్యాక మా కష్టం అంతా మర్చిపోయం. సినిమా చాలా పెద్ద హిట్ అయ్యింది. అని చెప్పగానే.. త్రిష కూడా అవును వర్షం సినిమాకే నేను చాలా కష్టపడ్డాను అంటూ చెప్పుకోచ్చింది. వర్షం సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది త్రిష. తెలుగులో నువ్వొస్తానంటే నేనొద్దంటానా, అతడు, పౌర్ణమి, స్టాలిన్, సైనికుడు, ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, కృష్ణ, బుజ్జిగాడు వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో కలిసి విశ్వంభర అనే పాన్ ఇండియన్ సినిమాలో నటిస్తుంది.

# హన్సిక "శ్రీ గాంధారి"ని తెలుగులో రిలీజ్ చేస్తున్న రాజు నాయక్

ప్రస్తుతం హారర్ జానర్ సినిమాలకి ఆదరణ ఎలా ఉంటుందో తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రముఖ హీరోయిన్ హన్సిక లీడ్ రోల్ లో చేస్తున్న చిత్రమే 'శ్రీ గాంధారి. మసాలా పిక్స్ బ్యానర్‌పై ఆర్ కన్నన్ దర్శకత్వం వహిస్తూ నిర్మించారు. ఇక ఈ చిత్రాన్ని సరస్వతి డెవలపర్స్‌తో కలిసి లచ్చురం ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాజు నాయక్ తెలుగులో రిలీజ్ చేస్తున్నారు.. ఈ మూవీని వీకేఆర్ (విక్రమ్ కుమార్ రెజింతల) సమర్పిస్తున్నారు.

ఈ చిత్రంలో హిందూ ట్రస్ట్ కమిటీకి హెడ్ ఆఫీసర్‌గా పనిచేసే యువతిగా హన్సిక ఈ చిత్రంలో నటించారు. ఆమె 'గంధర్వ కోట' పురాతన స్మారకానికి సంబంధించిన పరిశోధన ప్రాజెక్ట్‌ను చేపట్టడంతో అసలు కథ మొదలవుతుంది. ఒక రాజు నిర్మించిన శతాబ్దాల నాటి ఈ కోటలో ఎన్నో రహస్యాలుంటాయి. ఆ రహస్యాల్ని ఎలా బయటకు తీసుకు వచ్చారు? అన్నది కథ.శ్రీ గాంధారి కథను తొల్కప్పియన్, స్క్రీన్ ప్లేని ధనంజయన్ అందించారు. ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా బాల సుబ్రమణియన్, మ్యూజిక్ కంపోజర్‌గా ఎల్వీ గణేష్ ముత్తు, ఎడిటర్‌గా జిజింత్ర, సిల్వా స్టంట్ డైరెక్టర్‌గా పని చేశారు. మిస్టరీ, సస్పెన్స్, హారర్, థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'శ్రీ గాంధారి' చిత్రాన్ని డిసెంబర్‌లో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు రాజు నాయక్ సన్నాహాలు చేస్తున్నారు.




## డాక్యుమెంటరీపై కోర్టును ఆశ్రయించిన ధనుష్...

# నయన దంపతులపై దావా



లేడీ సూపర్ స్టార్ నయనతార.. తమిళ స్టార్ ధనుష్ మధ్య వివాదం మరింత ముదురుతోంది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న నయన్ డాక్యుమెంటరీ విషయంలో ధనుష్ వెనక్కి తగ్గడం లేదు. ఈ డాక్యుమెంటరీలో తన అనుమతి లేకుండా 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారంటూ రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ ఇప్పటికే డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వ్యవహారంపై ధనుష్ కోర్టును ఆశ్రయించారు. అనుమతి లేకుండా నేను రౌడీనే సినిమా విజువల్స్‌ను వాడుకున్నారని ధనుష్ నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ మద్రాస్ హైకోర్టులో దావా వేసింది. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై కూడా దావా వేసింది. ధనుష్ పిటిషన్‌ను పరిశీలించిన ధర్మాసనం.. విచారణకు అంగీకరించింది.కాగా, నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది.



# ఈ క్రిస్మస్ మాదే

## : హీరో నితిన్

టాలీవుడ్ యంగ్ హీరో నితిన్.. రాబిన్ హుడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా డిసెంబర్ లో విడుదల కానుంది. ఇప్పటికే నితిన్, వెంకీ కుడుముల కాంబోలో వచ్చిన భీష్మ మూవీ సూపర్ హిట్ అవ్వడంతో.. రాబిన్ హుడ్ పై అంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు. అయితే మూవీ నుంచి మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ మంచి రెస్పాన్స్ అందుకుంది. కంప్లీట్ యాక్షన్ కామెడీ ఎంటర్టైనర్ గా ఉండబోతున్నట్లు క్లారిటీ ఇచ్చేసింది. రీసెంట్ గా వచ్చిన ఫస్ట్ సింగిల్ కూడా అందరినీ ఆకట్టుకుంది. విజువల్స్ సినిమాపై క్యూరియాసిటీని పెంచేశాయి. దీంతో సినిమా నుంచి మరిన్ని అప్డేట్స్ కోసం వెయిట్ చేస్తున్నారు సినీ ప్రియులు. అయితే ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా మేకర్స్ ప్రెస్ మీట్ ను ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమానికి హీరో నితిన్, హీరోయిన్ శ్రీలీల సహా మూవీ టీమ్ కు చెందిన పలువురు హాజరయ్యారు. పలు విషయాలను పంచుకున్నారు. మీడియాతో చిట్ చాట్ కూడా నిర్వహించారు. ఆ సమయంలో శ్రీలీలతో కలిసి యాక్ట్ చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు నితిన్. ఇప్పటికే నితిన్, శ్రీలీల ఎక్స్ ట్రా ఆర్డినరీ మూవీ కోసం స్క్రీన్ షేర్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు మరోసారి రాబిన్ హుడ్ తో సందడి చేయనున్నారు. ఈ సినిమాతో శ్రీలీల, నాది హిట్ జోడీ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు నితిన్. తన కెరీర్ లో ఇదే అత్యంత భారీ బడ్జెట్ మూవీ అని చెప్పారు. క్రిస్మస్ మాదేనని, మంచి హిట్ కొడుతామని నితిన్ చెప్పారు. దర్శకుడు దీంతో ఆయన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. బాక్సాఫీస్ వద్ద మంచి హిట్ కొట్టేయ్ అన్న అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. నిజానికి నితిన్.. సరైన హిట్ కోసం ఎప్పటి నుంచో వెయిట్ చేస్తున్నారు. వరుస చిత్రాలు చేస్తున్నా.. కలిసి రావడం లేదు. ఇప్పుడు రాబిన్ హుడ్ తో కమ్ బ్యాక్ ఇవ్వాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ఇక రాబిన్ హుడ్ మూవీ విషయానికొస్తే.. నితిన్, శ్రీలీలతోపాటు రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. మరి క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20వ తేదీన విడుదల కానున్న రాబిన్ హుడ్ ఎలా ఉంటుందో చూడాలి.

# మరో స్టార్ హీరోకి జోడీగా శ్రీలీల

పుష్ప 2 సినిమాలో అల్లు అర్జున్‌తో కలిసి కిస్సిక్ ఐటెం సాంగ్‌కి డాన్స్ చేసిన ముద్దుగుమ్మ శ్రీలీల ప్రస్తుతం దేశం మొత్తం ఊపేస్తోంది. రెండు రోజుల్లోనే ఏకంగా 50 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకున్న కిస్సిక్ పాటతో శ్రీలీల ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా మారి పోయింది. ప్రస్తుతం శ్రీలీల టాలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. కోలీవుడ్‌లో తాజాగా ఈమె కొత్త సినిమాకు కమిట్ అయింది. ఇటీవల విడుదల అయిన అమరన్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా నిలిచిన శివ కార్తికేయన్ హీరోగా సుధా కొంగర దర్శకత్వంలో ఒక భారీ సినిమా రూపొందబోతున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆ సినిమా అధికారిక ప్రకటన వచ్చింది. టాక్ ఏంటంటే? శివ కార్తికేయన్ 'అమరన్' సినిమాతో ఏకంగా రూ.300 కోట్ల క్లబ్‌లో చేరాడు. నాలుగో వారంలోనూ సినిమా భారీ వసూళ్లు సొంతం చేసుకుంటున్న నేపథ్యంలో శివ కార్తికేయన్ క్రేజ్ ఏ స్థాయిలో పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. తమిళనాట స్టార్ హీరోల సరసన నిలిచిన శివ కార్తికేయన్ ప్రస్తుతం మురుగదాస్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యిందని సమాచారం అందుతోంది.

వచ్చే ఏడాదిలో సుధా కొంగర దర్శకత్వంలో ఒక ఛారిత్రాత్మక నేపథ్యంలోని సినిమాను శివ కార్తికేయన్ చేయబోతున్నాడు. ఆ సినిమాలో హీరోయిన్‌గా శ్రీలీలను ఎంపిక చేయడం జరిగిందని తమిళ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈ ఏడాది ఆరంభంలో మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాతో వచ్చిన శ్రీలీల కాస్త బ్రేక్ తీసుకుంది. పుష్ప 2 సినిమాలో ఐటెం సాంగ్ చేయడం ద్వారా మళ్లీ పుంజుకుంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న సినిమాల్లో శ్రీలీలకు ఛాన్స్ దక్కింది. ఇప్పుడు అమరన్ స్టార్‌తో శ్రీలీలకు ఛాన్స్ దక్కడంతో ఆమె స్థాయి మరింతగా పెరిగినట్లు అయింది. ముందు ముందు ఈ అమ్మడు మరిన్ని టాలీవుడ్, కోలీవుడ్ సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఈ ఏడాది కాస్త జోరు తగ్గించిన శ్రీలీల వచ్చే ఏడాది అర డజను సినిమాలతో వచ్చే అవకాశాలు ఉన్నాయట. ప్రస్తుతం శ్రీలీలకు టాలీవుడ్, కోలీవుడ్ నుంచి వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. అయితే వచ్చిన ప్రతి ఆఫర్‌ను ఈ అమ్మడు కమిట్ కాకుండా తక్కువ సినిమాలను మాత్రమే చేస్తుంది. ఒక వైపు చదువుకుంటూ మరో వైపు సినిమాలు చేస్తోందట. చదువు కోసం ఇటీవల కొన్ని సినిమా ఆఫర్లను తిరస్కరించిందనే వార్తలు వచ్చాయి. మొత్తానికి శ్రీలీల జోరు వచ్చే ఏడాది ఓ రేంజ్‌లో ఉండబోతుంది అనేందుకు సాక్ష్యంగా కిస్సిక్ పాట ఉండబోతుందని ఆమె ఫ్యాన్స్‌తో పాటు సినీ వర్గాల వారు, విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

